## క్లుప్తంగా

### నాణ్యతా ప్రమాణాలతో పనులు


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న గిరిధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణలతో చేపడుతున్నామని వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. 35వ డివిజన్‌లో రూ.20 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు శరత్‌చంద్ర, నాయకులు రంజిత్, రాఘవులు, కంతర్‌అలీ, రఫీ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

### 30న మహాజన సోషలిస్టు పార్టీ సమావేశం

నెల్లూరు(వేదాయపాళెం): నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 30న ఉదయం 10 గంటలకు జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి గొల్లపల్లి శ్రీనివాస్‌మాదిగ తెలిపారు. దర్గామిట్టలోని అంబేడ్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాస్థాయి సమావేశానికి రాష్ట్రాధ్యక్షుడు వైకో విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ అంబేడ్కర్, రమేష్, వెంకటేశ్వర్లు, జానకిమాల, మనీషా, విజయలక్ష్మి, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

### దివిజకు అభినందన



నెల్లూరు(వేదాయపాళెం):విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల పదవీ కాలాన్ని పొడిగించడంపై జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఖాజాన వెంకటశేషయ్య ఆచారి హర్షం వ్యక్తం చేశారు. నగరంలోని నివాసంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దివిజను విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు సోమవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేషన్ పాలకవర్గ పదవీకాలాన్ని పొడిగించడంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ గౌరవాధ్యక్షుడు జానకిరామయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్, వేములూరు రఘురామయ్య, చంద్ర, రామ్మూర్తి, శ్రీనివాస్, శానంపూడి మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

### 108 ఉద్యోగుల నిరసన

నెల్లూరు(అర్బన్): 108 ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద సోమవారం రిలే నిరసన దీక్షలు చేపట్టారు. 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు నరమాల సతీష్‌కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, నాగరాజు, షాజహాన్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.40లక్షలతో ట్రాఫిక్ ఐలాండ్ అభివృద్ధి

- నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్‌యాదవ్


ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందజేస్తున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఆజాద్ సెంటర్‌లో రూ.40లక్షలతో ట్రాఫిక్ ఐలాండ్, కనెక్టింగ్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. 47వ డివిజన్ ములుముడి బస్టాండ్ సెంటర్, కంసాలివీధి, గుప్తాపార్కు సెంటర్, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర నియోజకవర్గ పరిధిలో దెబ్బతిన్న రోడ్లు, పెండింగ్ రోడ్లు, డ్రైనేజీల పనులను ఇప్పటికే ప్రారంభించామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా గుర్తించిన చిన్నచిన్న సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామన్నారు. అందులో భాగంగా సుమారు రూ.8కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. 400 విద్యుత్ స్తంభాలు నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. నాలుగేళ్లుగా ప్రజల్లో కనిపించని కొందరు నాయకులు తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నగర ప్రజల ఆశీస్సులతో ముందుకెళుతున్నానన్నారు. తనపై ఎవరెన్ని వ్యూహాలు పన్నినా..ఎంత మంది కలిసొచ్చినా తన యుద్ధం నేరుగా ఉంటుందన్నారు. 2019లో ప్రజల మద్దతుతోనే విజయంసాధించానన్నారు. ఎవరో ఏదో చేస్తారని భయపడే స్వభావం తనదికాదన్నారు. పెద్ద పెద్ద వాళ్లతో ఢీకొని నిలబడి ఉన్నాని.. ఎంతమంది తనను ఢీకొంటే అంతగా తాను ఎదుగుతున్నట్లు అర్థమవుతుందన్నారు. డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్, స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణఆచారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): 48వ డివిజన్‌కు చెందిన వ్యాపారులు షేక్ నిషాద్, షేక్ నౌషాద్, కరీముల్లా వారి మిత్రబృందం 50మందితో కలిసి నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇస్కాన్‌సిటీలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి నగర ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరడం సంతోషకరమన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన కార్పొరేషన్ల చైర్‌పర్సన్లు**

రాష్ట్ర జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, ముస్లిం సంచారజాతుల చైర్‌పర్సన్ సయ్యద్ ఆసీఫా నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌ను ఆయన స్వగృహంలో సోమవారం కలిశారు. గజమాలతో సత్కరించి తమ పదవీకాలాన్ని పొడిగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్ కరీముల్లా, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హంజాహుస్సేనీ, జిల్లా వక్ఫ్‌బోర్డు కమిటీ చైర్మన్ మీరామొహిద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న నెల్లూరు ఆర్టీఓ మురళీమోహన్

నెల్లూరు(క్రైమ్): రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించాలని జిల్లా ప్రజారవాణాధికారి పీవీ శేషయ్య అన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఏపీపీటీడీ(ఆర్టీసీ) నెల్లూరు-1 డిపో గ్యారేజ్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సిబ్బందికి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలోనే నెల్లూరు రీజియన్ కేఎంపీఎల్, యాక్సిడెంట్ ఫ్రీలో ప్రథమస్థానంలో ఉందని, దాన్ని కొనసాంచేందుకు అందరూ శ్రమించాలని పిలుపునిచ్చారు. నెల్లూరు-1,2 డిపోల మేనేజర్లు మురళీకృష్ణ, శివకేశవ యాదవ్ పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): ద్విచక్ర వాహనదచోదకులు హెల్మెట్‌ను విధిగా ధరించాలని నెల్లూరు ఆర్టీఓ మురళీమోహన్ సూచించారు. భక్తవత్సలనగర్‌లోని కేఎన్నార్ మున్సిపల్ స్కూల్‌లోని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను సోమవారం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బంగే ఇండియా ప్రతినిధులు దక్షిణామూర్తి, అశోక్, కావలి ఆర్టీఓ సుధాకరరెడ్డి, ఎంవీఐలు బాలమురళీకృష్ణ, రాంబాబు, పూర్ణచంద్రరావు, హెడ్‌మాస్టర్ విజయప్రకాష్ పాల్గొన్నారు.

## స్పందనకు వినతుల వెల్లువ

నెల్లూరు(అర్బన్): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు ఉన్నతాధికారులు మేమున్నామంటూ భరోసా కల్పించారు. నెల్లూరులోని కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి జేసీ కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మ తదితరులు అర్జీలు స్వీకరించారు. అనంతరం జేసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పందన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ-ఆఫీస్ ద్వారానే ఉత్తర, ప్రత్యుత్తరాలు నిర్వహించాలని ఆదేశించారు. డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జెడ్పీ సీఈఓ చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు, సీపీఓ సాలెంరాజు, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, భూ సర్వే రికార్డుల ఏడీ హనుమాన్‌ప్రసాద్, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖాధికారిణి కనకదుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్పందనకు 62 ఫిర్యాదులు**

నెల్లూరు(క్రైమ్): ఆస్తి కోసం చిత్రహింసలు పెడుతున్నారు.. భర్త వేధిస్తున్నాడు.. ఉద్యోగాల పేరిట మోసగించారు.. ప్రేమ పేరిట వంచించారు.. ఇలా ఒక్కొక్కరిది ఒక్కో సమస్య. తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసు ఉన్నతాధికారులను కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. మొత్తం 62 మంది తమ ఫిర్యాదులను ఎస్పీ సీహెచ్ విజయారావు, సెబ్ అధికారిణి కె.శ్రీలక్ష్మికి అందజేశారు.

## వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నెల్లూరు(అర్బన్): కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వాల్‌పోస్టర్లను కలెక్టర్ చక్రధర్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. దస్తావేజులు, రిజిస్ట్రేషన్లపై ప్ర జల్లో అవగాహన పెంచాలని అధికారులకు సూ చించారు. అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

నెల్లూరు(క్రైమ్): వివాహితను అదనపుకట్నం కోసం వేధింపులకు గురిచేసిన ఘటనలో భర్త, అత్తింటివారిపై పోలీసులు వేధింపుల కేసు నమోదు చేశారు. వివరాలు..జనార్దన్‌రెడ్డికాలనీకి చెందిన శివయ్య, జరీనాబాను దంపతులు. వారిది ప్రేమ వివాహం. వివాహానంతరం కొంతకాలం వారి కాపురం సజావుగా సాగింది. అనంతరం భర్త, అత్తింటి వారు అదనపు కట్నం కోసం ఆమెను వేధించసాగారు. దీంతో బాధితురాలు ఆదివారం రాత్రి నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్‌బాబు సోమవారం తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని ఏకేనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఏపీ టూరిజం విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నెల్లూరు వెస్ట్-1 విద్యుత్‌శాఖ ఏఈ లక్ష్మీబాయి సోమవారం తెలిపారు. కొండాయపాళెం గేట్, మిలటరీ కాలనీ, పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

- ఎన్టీఆర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని బాలాజీనగర్ ఏఈ ప్రసాద్‌రావు సోమవారం తెలిపారు. ఎన్టీఆర్‌నగర్, రాయపాళెం, రాంజీనగర్, పద్మావతినగర్, ఏసీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవం


కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రదక్షణ


అగ్నిగుండ ప్రవేశానికి సిద్ధమైన భక్తులు

నెల్లూరు(బృందావనం): స్టోన్‌హౌస్‌పేటలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అగ్నిగుండ ప్రవేశ మహోత్సవాన్ని సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాఘశుద్ధ విదియను పురస్కరించుకుని బ్రహ్మశ్రీ గండికోట బాలసుబ్రహ్మణ్యంశర్మ ఆధ్వర్యంలో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు కన్య, సువాసిని, తదితర పూజలు, విశేష హోమాలు నిర్వహించారు. రాత్రి అమ్మవారి ఆలయ ప్రదక్షిణ, నిప్పుల గుండ ప్రవేశం, కన్య పూజ, పూర్ణాహుతి సమర్పణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి సింహ వాహనంపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు.నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్ష, కార్యదర్శులు సుంకు మనోహర్, ఐతా రామచంద్రరావు, కోశాధికారి పబ్బిశెట్టి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి దొంతంశెట్టి వివేకానంద, తదితరులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణాపై విస్తృత అవగాహన


మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

నెల్లూరు(అర్బన్): జిల్లాలో బాలల అక్రమ రవాణా, మాదక ద్రవ్యాల నిషేధంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. బాలల హక్కుల పరిరక్షణకు విద్యాశాఖ, సెబ్, పంచాయతీరాజ్, పోలీసు శాఖలు, బాలల సంరక్షణ సమితి, ఐసీడీఎస్, సోషల్ వెల్ఫేర్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆస్పత్రులు, ఆలయాలు, పాఠశాలల సమీపంలో మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, ప్రభుత్వ పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ సిద్ధానాయక్, జిల్లా ఔషధ నియంత్రణశాఖ ఏడీ వీరకుమార్‌రెడ్డి,. జెడ్పీ సీఈఓ చిరంజీవి, ఐసీడీఎస్ పీడీ సౌజన్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకట్రామిరెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డీడీ రమాదేవి, బాలల సంరక్షణ శాఖ అధికారులు సమత, సుమలత, సుజాత పాల్గొన్నారు.

**రోగులకు మెరుగైన వైద్యసేవలు**

రోగులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఓపీ కాపీని రోగులకు ఇవ్వాలని సూచించారు. డాక్టర్లు, సిబ్బంది, మందుల వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్లు సెలవులో ఉంటే ఆ వివరాలను ప్రదర్శించాలన్నారు. డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్‌ఎంఓ ఉషాసుందరి, సివిల్ సర్జన్ మునికృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ జయంతి


దేశభక్తి నాయకుల వేషధారణలో విద్యార్థులు

నెల్లూరు (టౌన్): నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనేతాజీ పైలెట్ స్కూల్ విద్యార్థులు ఆత్మకూరు బస్టాండ్ నుంచి బోసు బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమంలో సీఐ రాములనాయక్, కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, సౌత్ 3160 గవర్నర్ నాగసతీష్‌బాబు, వాకర్స్ జిల్లా గవర్నర్ వెంకటాద్రిరెడ్డి, నేతాజీ విద్యా సంస్థల అధ్యక్షులు వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్లు నరేంద్రరెడ్డి, సుబ్రామ్, అలేఖ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- ఏబీవీపీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు, నాయకులు యశ్వంత్, సాయి, నరసింహ, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.
- కేఎన్నార్ మున్సిపల్ స్కూల్‌లోని ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ ఆఫీసరు నరేంద్రబాబు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ స్పందనకు 31 వినతులు


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ హరిత

నెల్లూరు సిటీ: కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 31 అర్జీలు అందాయి. డయల్ యువర్ కమిషనర్‌కు మరో ఏడు విజ్ఞప్తులు వచ్చాయి. స్పందనకు సమస్యలపై వచ్చిన నగర ప్రజల నుంచి కమిషనర్ హరిత వినతిపత్రాలు స్వీకరించారు. స్పందన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తూకుమానుమిట్ట వద్ద రోడ్డును ఆక్రమించి కొందరు ఇనుము, ప్లాస్టిక్ వ్యాపారాలు సాగిస్తున్నారని, ఆక్రమణలను తొలగించాలని స్థానికులు విన్నవించగా, వెంటనే ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎంహెచ్‌ఓ వెంకటరమణ, ఎస్‌ఈ సంపత్‌కుమార్, సెక్రటరీ హేమావతి, మేనేజర్ ఇనయతుల్లా పాల్గొన్నారు.

## వైభవంగా గంధ మహోత్సవం

నెల్లూరు రూరల్: 31వ డివిజన్ టైలర్స్‌కాలనీలోని నాగూర్ మీరా దర్గాలో సోమవారం గంధ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గంధోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కుకాటి హరిబాబు, వైఎస్సార్‌సీపీ డివిజన్ అధ్యక్షుడు బత్తల కృష్ణ, నాయకులు రఘు, యానాదయ్య, కరీముల్లా, ఖాదర్‌బాషా, గౌస్‌బాషా, సుబ్బారెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.


## సమరయాత్ర జయప్రదానికి పిలుపు

నెల్లూరు (టౌన్): రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి ప్రారంభించనున్న సమరయాత్రను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బాలాజీనగర్‌లోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో సమర యాత్ర వాల్‌పోస్టర్లును సోమవారం ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు హర్ష, నగర కార్యదర్శి నరేంద్ర, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు షారూఖ్, నాయకులు శ్రీనివాసులు, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఘన నివాళి

నెల్లూరు(లీగల్): ఇటీవల మృతి చెందిన నెల్లూరు బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాదులు సూర్యప్రకాష్‌రావు, మోహన్‌బాబు, రాధిక, చంద్రారెడ్డికి సోమవారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీ యామిని పాల్గొని న్యాయవాదులకు నివాళులర్పించారు. ఏపీ బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమామహేశ్వరరెడ్డి, శ్రీధర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కృష్ణచైతన్యలో మెగా జాబ్‌మేళా



నెల్లూరు (టౌన్): కాకుటూరులోని కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో అలస్టమ్ మేజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్‌మేళాకు మొత్తం 1031 మంది విద్యార్థులు హాజరవగా, 320 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. కళాశాల డైరెక్టర్లు కృష్ణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి,పీజీ కళాశాల ప్రిన్సిపల్స్ మల్లికార్జునయ్య, జ్యోతి, ప్లేస్‌మెంట్ అధికారి భానుచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.